

# నవభూమి హైదరాబాద్

10 ఏప్రిల్,2025 గురువారం|పేజీలు:9

www.epaper.navabhoomi.in


# బీజేపీని ఖతం చేస్తా

- రాహుల్ సమక్షంలో రేవంత్ పవర్‌ఫుల్ స్పీచ్
- అహ్మదాబాద్ ఏఐసీసీ సమావేశాల్లో రేవంత్
- దేశ ప్రజలను మోసగిస్తున్న మోదీ సర్కార్
- మణిపూర్ అశాంతి..ఢిల్లీలో రైతుల ఆందోళనపై మోదీ ఎందుకు స్పందించడం లేదు
- రాహుల్ మాట ఇస్తే అమలు చేసి తీరుతాం



**హైదరాబాద్ ఏప్రిల్ 9:(నవభూమి ప్రతినిధి) :** గాంధీ పరివార్‌కు, గాడ్సే పరివార్‌కు మధ్య జరుగుతున్న రాజకీయ పోరాటంలో గెలుపు గాంధేయవాదులదేనని తెలంగాణ ముఖ్యంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. అహ్మదాబాద్ వేదికగా జరగుతున్న ఏఐసీసీ సమావేశాల్లో ఆయన మాట్లాడుతూ తెలంగాణలో బీజేపీని ఖతం చేయడమే తమ లక్ష్యమన్నారు. మోదీ గ్యారంటీలతో దేశ ప్రజలను బీజేపీ మోసం చేస్తోందని విమర్శించారు. మణిపూర్‌లో అశాంతి, ఢిల్లీలో రైతుల ఆందోళనపై మోద ఎందుకు మౌనం వహిస్తున్నారని ప్రశ్నించారు. రాహుల్ గాంధీ మాట ఇస్తే అమలు చేసి తీరుతామన్నారు. రాహుల్ గాంధీ గ్యారంటీ అంటే కచ్చితంగా అమలయ్యే గ్యారంటీ అని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

దేశంలో ఉద్యోగాలు లేక యువత ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని రేవంత్ రెడ్డి తెలిపారు. ఏడాదకి 2కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పిన మోదీ ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారన్నారు. ఇప్పటివరకు 20 కోట్ల ఉద్యోగాలు ఎక్కడ ఇచ్చారని అడిగారు. గాడ్సే వారసులతో లడాయికి గాంధేయవాదులు సిద్ధంగా ఉన్నారన్నారు. కేవలం మోదీ, అమిత్ షాకు తప్ప సామాన్యులకు ఉద్యోగాలు రాలేదని రేవంత్ రెడ్డి ఆరోపించారు. మహిళలు, యువత, రైతులు ఇలా అన్ని వర్గాల ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఆంగ్లయుల కంటే గాంధీజీని చంపిన గాడ్సే వారసులైన బీజేపీ నాయకులతో ఈ దేశానికి ఎంతో ప్రమాదకరమని విమర్శించారు. రాహుల్ గాంధీ నేతృత్వంలో గాంధీ ఆలోచనలతో ముందుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. బీజేపీ నేతలు ఇక ఎక్కువకాలం ప్రజలను మోసం చేయలేరన్నారు. రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారం తెలంగాలో రైతు రుణమాఫీ చేశామని రేవంత్ రెడ్డి తెలిపారు. రూ.2లక్షల వరకు రుణమాఫీ చేశామని, లక్షలాది మది రైతులు, వారి కుటుంబాల్లో సంతోషం నింపామని చెప్పారు. తెలంగాణలో కులగణన చేశామని, దీనికి అనుగుణంగా రిజర్వేషన్ల పెంపును అనుమతించాని జంతర్ మంతర్‌లో ధర్నా చేశామన్నారు.

**బీజేపీకి సవాల్**

తెలంగాణలో బీజేపీని అడుగుపెట్టనీయబోనని రేవంత్ రెడ్డి సవాల్ విసిరారు. గాంధీ, సర్దార్ వల్లభాయ్ పటేల్ పుట్టిన గడ్డపై సీడబ్ల్యూసీ సమావేశాలు జరిగాయని, ఇక్కడి సమావేశాల స్ఫూర్తితో తిరిగి తెలంగాణకు వెళ్లి బీజేపీని ఖతం చేయడమే లక్ష్యంగా పనిచేస్తానన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని కాంగ్రెస్ ఇచ్చిందన్నారు. అక్కడి ప్రజలు సోనియాగాంధీ, రాహుల్ గాంధీ నేతృత్వంలోని కాంగ్రెస్ పార్టీపై పూర్తి విశ్వాసంతో ఉన్నారని తెలిపారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని అమలుచేసి తీరుతామన్నారు.

బీజేపీపై ప్రజల్లో విశ్వాసం పోయిందని, రానున్న రోజుల్లో మోదీ ప్రజలను మాయ చేయలేరన్నారు. ప్రజల సమస్యలపై రాహుల్‌గాంధీకి పూర్తి అవగాహన ఉందని రేవంత్ రెడ్డి తెలిపారు.

## 14న 423 మందికి నియామక పత్రాలు

**సీఎం చేతుల మీదుగా అందజేత**
**నీటిపారుదల శాఖ ఏర్పాట్లు పూర్తి**



**హైదరాబాద్-నవభూమి బ్యూరో:** నీటిపారు దల శాఖలో ఇటీవలే ఎంపికైన 199 మంది జూనియర్ టెక్నికల్ అధికారులు (జేటీవో), 224 మంది అసిస్టెంట్ ఇంజనీర్లు(ఏఈ)లకు 14న సీఎం రేవంత్ నియామక పత్రాలు అందించనున్నారు. రాజేంద్రనగర్‌లోని వాలంతరీలో జరిగే కార్యక్రమంలో నియామక పత్రాలు ఇవ్వనున్నారు. దీనికోసం ఇప్పటికే నీటిపారుదల శాఖ పూర్తిస్థాయిలో ఏర్పాట్లు చేసింది. తుది దశ సర్టిఫికెట్ల వెరిఫికేషన్ కూడా పూర్తి చేశారు. మరోవైపు ఈ కార్యక్ర మానికి సంబంధించిన ఏర్పాట్లపై సమీక్షిం చడానికి వీలుగా గురువారం నీటిపారుదల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్‌రెడ్డి వాలంతరీని సందర్శించను న్నారు. నియామక పత్రాలు అందించే కార్యక్రమం పూర్తయ్యాక వివిధ ప్రాజెక్టుల పనులపై సీఎం రేవంత్, మంత్రి ఉత్తమ్‌తో కలిసి, సమీక్ష చేయనున్నారు.

## నేరాల నియంత్రణలో తెలంగాణ పోలీసులు టాప్

- ప్రజల భద్రత, రక్షణలో దేశంలోనే మొదటి స్థానం: డీజీపీ
- పోలీసుశాఖ 18 పతకాలను సాధించి గొప్ప పేరు సాధించింది
- రాష్ట్రంలో హత్యలు, అత్యాచారాలు తగ్గుముఖం పట్టాయి
- రెడ్ హిల్స్‌లో జరిగిన సదస్సులో డీజీపీ

**హైదరాబాద్-నవభూమి బ్యూరో:** రాష్ట్ర ప్రజల భద్రత, రక్షణ, నేరాల నియంత్రణలో దేశంలోనే తెలంగాణ పోలీసు శాఖ మొదటి స్థానంలో నిలిచిందని డీజీపీ జితేందర్ పేర్కొన్నారు. ఈ మేరకు పోలీసుశాఖ 18 పతకాలను సాధించి గొప్ప పేరు సాధించిందన్నారు. రాష్ట్రంలో హత్యలు, అత్యాచారాలు తగ్గుముఖం పట్టాయని పేర్కొన్నారు. బుధవారం రెడ్ హిల్స్‌లో 'ఇన్నోవేషన్ ఫర్ బెటర్ విజిలెన్స్ అండ్ పబ్లిక్ సేఫ్టీ ఇన్ ద స్టేట్' అంశంపై నిర్వహించిన సదస్సుకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. హింసాత్మక సంఘటనలు తలెత్తితే 100, 112, 911 ఫోన్ నంబర్లలో సంప్రదించాలని.. ఆన్‌లైన్ మోసాలు, ఖాతాల నుంచి సొమ్ము పొగొట్టుకుంటే 1930కి ఫిర్యాదు చేయాలని అన్నారు.

# రేవంత్ ప్రభుత్వం కొత్త దందా ఇదే..

## హరీశ్‌రావు సంచలన ఆరోపణలు



**హైదరాబాద్ ఏప్రిల్ 9:(నవభూమి ప్రతినిధి) :** తెలంగాణ రాష్ట్రం మొత్తం ప్రస్తుతం మాజీ సీఎం, బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్ వైపు చూస్తోందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు తెలిపారు. ప్రజలు ప్రస్తుతం కేసీఆర్‌ను కోరుకుంటున్నారని చెప్పారు. వరంగల్‌లో జరిగే బీఆర్‌ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఇవాళ (బుధవారం) సంగారెడ్డి జిల్లాలోని సిద్ధి వినాయక దేవాలయంలో హరీష్‌రావు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా హరీష్‌రావు మీడియాతో మాట్లాడారు. రేవంత్ రెడ్డి పాలన గురించి ప్రజలకు అర్థమైందని అన్నారు. ఎల్‌ఆర్‌ఎస్ పేరుతో వసూళ్లు చేస్తున్నారని హరీశ్‌రావు ఆరోపించారు.

జీవో 58, 59ను కాంగ్రెస్ ప్రభుత్వం బొంద పెట్టిందని హరీశ్‌రావు విమర్శించారు. రైతు రుణమాఫీ, రూ. 4వేల ఫించన్‌తో సహా సంక్షేమ పథకాలన్నీ మూలన పడ్డాయని అన్నారు. 13 లక్షల పేదల పిల్లలకు కల్యాణలక్ష్మీ ఇచ్చిన ఘనత కేసీఆర్‌దని చెప్పారు. రేవంత్ రెడ్డి మాయమాటలతో ప్రజలను మోసం చేశారని మండిపడ్డారు. కేసీఆర్ తెలంగాణను నిలబెడితే.. రేవంత్ రెడ్డి పడగొట్టారని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రంలో జీఎస్టీ గ్రోత్, స్టాంప్ అండ్ రిజిస్ట్రేషన్, ఇతర ఆదాయాలు తగ్గిపోయాయని చెప్పారు. కేసీఆర్ మొక్కలు నాటితే.. రేవంత్ రెడ్డి మాత్రం చెట్లు నరుకుతున్నారని ఆరోపించారు. చివరకు హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో 400 ఎకరాల భూమిని స్వాధీనం చేసుకుని, అడవిలోని మూగజీవులను చంపిన శాపం రేవంత్‌దేనని హరీశ్‌రావు విమర్శించారు.

**కాంగ్రెస్ పాలన ఆగమాగం...**

'ఢిల్లీలో ధర్నా, సమావేశం పెడితే రేవంత్ రెడ్డి పిలిస్తే రాహుల్ గాంధీ రాలేదు. రేవంత్ పాలన ఆగమాగం అయ్యింది.. మంత్రులే ఆయన మాట వినే పరిస్థితి లేదు. దేవుని మీద ఒట్టు పెట్టి.. దేవుడినే రేవంత్ మోసం చేశారు. రియల్ ఎస్టేట్ వ్యాపారం మొత్తం కునారిల్లిపోయింది. తెలంగాణలో అన్ని వర్గాలు దివాళా తీశాయి. మెట్రో రైలు, ఫార్మా ప్రాజెక్టులు ముందుకు సాగటం లేదు. కాంగ్రెస్ పాలనలో తాగునీరు, కరెంటు కష్టాలు మొదలయ్యాయి. ఏడాది తిరగకుండానే లక్షా 50 వేల కోట్ల రూపాయల అప్పు తీసుకొచ్చారు. తెలంగాణను అభివృద్ధి చేసిన ఘనత కేసీఆర్‌ది. పదేళ్ల కేసీఆర్ పాలన దేశంలో నంబర్ వన్‌గా మారింది.. ధాన్యాగారంగా మారింది' అని హరీశ్‌రావు తెలిపారు.

వారికి రేవంత్ క్షమాపణ చెప్పాలి. 'ఢిల్లీలో కూడా రేవంత్‌రెడ్డి పని అయిపోయింది. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఇన్‌చార్జి మీనాక్షి ఆదేశించిందట ఉపముఖ్యమంత్రి కేసులు ఉపసంహరించుకుంటారంట. రేవంత్ రెడ్డి పెట్టింది తప్పుడు కేసులని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చెప్పినట్లే కదా. అక్రమ కేసులు పెట్టినందుకు రాష్ట్ర హోం మంత్రిగా, ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి హెచ్‌సీయూ విద్యార్థులకు క్షమాపణ చెప్పాలి. హెచ్‌సీయూ అడవులు నరికి మూగజీవాల ఉసురు పోసుకుంటున్నారు. రిజిస్ట్రేషన్ ఆఫీస్‌లో ఈగలు కొట్టుకునే పరిస్థితి ఏర్పడింది. రుణమాఫీ అసలు ఇయ్యాల్సింది రూ. 49 వేల కోట్లు, అసెంబ్లీలో చెప్పింది రూ.31 వేల కోట్లు, ఇచ్చింది రూ. 15, 16 వేల కోట్లు కూడా లేదు.

మొన్న అగ్రికల్చర్ యూనివర్సిటీలో వంద ఎకరాల భూమి తీసుకొని అక్కడ చెట్లు నరికేశారు. నిన్న హెచ్‌సీయూ 400 ఎకరాల అడవులనూ నరికి మూగజీవుల పాపం కట్టుకున్నాడు. ఏం పాపం చేశాయని మూగజీవాల ఉసురు పోసుకుంటున్నారు. రాహుల్ గాంధీ, సోనియాగాంధీ మరుసటి రోజు రేవంత్ రెడ్డి లేకుండా టీపీసీసీ అధ్యక్షులతో ఉపముఖ్యమంత్రితో ఫొటోలు దిగారు' అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

# లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

### చేసిన కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్ - ఏప్రిల్ 9:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం పరిధిలోని ఇటీవలే అనారోగ్య పరిస్థితులతో ఆసుపత్రిలో చికిత్స పొందిన దుంపటి కిషన్ రూ.52,500/-, కాడలి దుర్గాప్రసాద్ రూ.40,000/-,ముచర్ల రమాదేవి రూ.30,000/- గార్లకు కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ తన నివాసం వద్ద సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు..ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూసీఎం సహాయానిధి నిరుపేదలకు కొండంత అండగా మారిందాన్నారు.. బడుగు, బలహీన వర్గాల ఆశజ్యోతి, పేదల పెద్దన్న మన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ప్రజాపాలనలో ప్రజా సంక్షేమమే, ప్రజా శ్రేయస్సే మన ప్రభుత్వ లక్ష్యం అన్నారు.. పేద,మధ్యతరగతి ప్రజలకు కార్పొరేట్ వైద్యం అందించడమే రేవంతన్న ఆశయం అన్నారు. ఈ కార్యక్రమంలో బి.శివకుమార్ గౌడ్, మాజీ కార్పొరేటర్ ఏనుగుల శ్రీనివాస్ రెడ్డి,సంజీవ్ కుమార్, అరుణ్ కుమార్, మాక్బుల్, మోటే శ్రీనివాస్, సూర్యనారాయణ గార్లతో పాటు పాల్గొన్నారు

# వీరబ్రహ్మం స్వామి ఆలయానికి రావాలని ఎంపి ఈటల రాజేందర్‌కు ఆహ్వానం



**కుత్బుల్లాపూర్ - ఏప్రిల్ 9:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం పరిధిలో గాజులరామారం రావి నారాయణరెడ్డి నగర్ ప్రాంగణ గాలి పోచమ్మ బస్తీలో నూతన శ్రీశ్రీశ్రీ వీరబ్రహ్మం స్వామి దేవాలయం ఆహ్వానం పత్రికా ఈరోజు బిజెపి నాయకులు ఎంపి ఈటల రాజేందర్ కార్యాలయంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గిరి వర్ధన్ ఆహ్వానం పత్రిక ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు రావుల శేషగిరిరచ్చ చక్రధర్ నరసింహ మురళీకృష్ణ మధు వైకుంఠం సుందర్ రావు శివ రవీందర్ తదితరులు పాల్గొన్నారు

# శ్రీనివాసగిరి శ్రీ వెంకటేశ్వరస్వామి (గుట్ట) దేవాలయంలో, వైభవంగా 16 రోజుల పండుగ

**పాల్వంచ ఏప్రిల్ 8 నవభూమి ప్రతినిధి:** పాల్వంచ శ్రీనివాస కాలనీ శ్రీనివాసగిరి శ్రీ వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో (గుట్ట) శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వరస్వామి వార్షిక కళ్యాణం అనంతరం 16 రోజుల పండుగను ఘనంగా నిర్వహించారు. బుధవారం దేవాలయం పూజారులు తోలేటి నగేష్ కుమార్, ఆరుట్ల ఫణికుమారాచార్యులు ఆధ్వర్యంలో పుష్పాభిషేకం వంటి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ ప్రత్యేక పూజల్లో రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్, పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు, సతీమణి విమలాదేవి దంపతులు పాల్గొన్నారు.ఈ సందర్బంగా పూజారులు పట్టు కండువాతో కొత్వాల ను సత్కరించి, ఆశీర్వచనం తెలిపారు. అనంతరం దేవాలయం కమిటీ సభ్యులను కొత్వాల అభినందించారు. ఈ కార్యక్రమాల్లో కమిటీ సభ్యులు కందుకూరి రామకృష్ణ, ఊకే భద్రయ్య, ఆరుట్ల లక్ష్మణ్, బండి అంబేద్కర్, ధర్మపురి రాము, కంతాల వెంకన్న, పసుమర్తి వెంకటేశ్వరరావు, మేదరమెట్ల శ్రీను, కాంగ్రెస్ నాయకులు వై వెంకటేశ్వర్లు, పైడిపల్లి మహేష్, ఉండేటి శాంతివర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# మల్లంపేట్లో జైబాపు-జై భీమ్-జై సంవిధాన్

**కుత్బుల్లాపూర్ - ఏప్రిల్ 9:(నవభూమి ప్రతినిధి)** ఏఐసిసి అత్యంత ప్రతిష్టాత్మకంగా దేశవ్యాప్తంగా తీసుకున్న జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ఇంచార్జ్ కాంగ్రెస్ పార్టీ కోలన్ హన్మంత్ రెడ్డి ఆదేశాల మేరకు దుండిగల్ మున్సిపాలిటీ లోని మల్లంపేట్ జనరల్ సెక్రటూరీ దూసకంటి పద్మ రావు అధ్వర్యంలో నిర్వహించిన పాదయాత్ర కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కోలన్ హన్మంత్ రెడ్డి తో కలిసి పాల్గొన్న మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా గ్రంధాలయ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బొంగునూరి ప్రభాకర్ రెడ్డి, బొంగునూరి కిషోర్ రెడ్డి, రాము గౌడ్, ఎస్ ప్రకాష్, జి శ్రీనివాస్, జి . మల్లేష్, ఎస్ కృష్ణ, విజయ్, హరివర్ధన్ రావు, నాని, అభి, రేవంత్ రెడ్డి, సురేందర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న భాజపా ప్రభుత్వం దేశ రాజ్యాంగాన్ని మార్చే కుట్రలను ప్రజలందరికీ తెలియచేస్తూ, జాతిపిత మహాత్మా గాంధీ రాజ్యాంగ రచయిత అంబేద్కర్ త్యాగాలను తెలియచేస్తు ప్రజలను చైతన్యవంతం చేయడం కోసమే ఈ జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు తెలిపారు




# పెంచిన వంట గ్యాస్ ధరను వెంటనే కేంద్ర ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలి

■ సిపిఎంకుత్బుల్లాపూర్ మండల కమిటీ సభ్యులు కీలుకాని లక్ష్మణ్



**కుత్బుల్లాపూర్ - ఏప్రిల్:(నవభూమి ప్రతినిధి)** షాపూర్ నగర్‌లో కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ బండపై రూ. 50ని వెంటనే ఉపసంహరించుకోవాలని సిపిఎం మండల కార్యదర్శి కీలుకాని లక్ష్మణ్,మండల కమిటీ సభ్యులు, కామ్రేడ్ బి సత్యం కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈరోజు షాపూర్ రైతుబజార్ నుండి శుభం హొటల్ వరకు నిరసన ర్యాలీ అనంతరం షాపూర్ ప్రధాన రోడ్ పై నిరసన వ్యక్తం చేస్తూ రాస్తారోకో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం వంట గ్యాస్ ధర రూ: 50కి పెంచడం మూలంగా గ్యాస్ ధర రూ:876 నుండి రూ: 905 పెరగడం మూలంగా పేద, మధ్యతరగతి ప్రజలపై తీరని భారం పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో బిజెపి ప్రభుత్వం



అధికారంలోకి వచ్చిన 11 సంవత్సరాల కాలం నుండి పెట్రోల్, డీజిల్ ధరలతో పాటు గ్యాస్ ధరను ఇష్టానుసారం పెంచడం వల్ల ప్రజలపై మోయలేని భారం పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికే అనేక నిత్యవసర వస్తువులు ధరలు పెరిగి పెరిగిన ధరలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రజలపై ములిగే నక్కపై తాటి పండు పడ్డ చందంగా ధరల మీద ధరలు పెంచడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రజలపై గ్యాస్ బండ భారం మోపటం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు. అంతర్జాతీయ వ్యాప్తంగా ఆయిల్ ధరలు తగ్గుముఖం పట్టినప్పటికీ దానికి అనుగుణంగా పెట్రోల్,డీజిల్, గ్యాస్ ధరలను తగ్గించాల్సిన మోడీ ప్రభుత్వం ఆయిల్ కంపెనీల లాభాల కోసం ప్రజలపై భారాలు మోపుతున్నారని ఆరోపించారు. పెంచిన గ్యాస్ ధరలను తగ్గించేంతవరకు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు ఈ దేవదానం డి కరుణాకర్, రావుల స్వాతి , %ఎ% కలీల్, జి వెంకన్న, భాష దుర్గనాయక్, యాదవరెడ్డి, నర్సింహులు, గోపి, సాదులు , తదితరులు పాల్గొన్నారు.

# కౌకూర్‌లో ప్రజల సమస్యలు పరిష్కరించడానికి కృషి

■ కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్





**అల్వాల్, నవభూమి ప్రతినిధి, ఏప్రిల్ 9:** కౌకుర్ లోని రాజీవ్ గృహకల్ప , భరత్ నగర్ , ధరణి ఎంక్లేవ్ ప్రాంతంలో ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించడానికి కృషి చేస్తున్నామని స్థానిక కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్ చెప్పారు . బుధవారం ఆయన అధికారులు స్థానికులు పార్టీ కార్యకర్తలతో పర్యటించారు. ముందుగా ధరణి కాలనీలో వేస్తున్న సిమెంట్ రోడ్డు పనులను పరిశీలించారు, ధరణి కాలనీ నుండి రాజీవ్ గృహకల్ప కు దారి వేయడానికి పరిశీలించారు కార్యక్రమంలో డి ఈ రఘు, ఏ ఈ రవళి, ఇంజనీరింగ్



భాగం, జిహెచ్ఎంసి విభాగం , వాటర్ వర్క్స్ మరియు శివరాజ్ బోర్డ్ అధికారులు పాల్గొన్నారు. వీరితోపాటు కాంగ్రెస్ లీడర్స్ సురేందర్ రెడ్డి, మల్లికార్జున్, శివరాజ్, నక్క శివ, రాజు గౌడ్, శ్రీకాంత్ . రెసిడెంట్స్ ప్రెసెంట్ సూర్య, దేవేందర్, రవి భూషణ్, రవీందర్, ఆనంద్, విశ్వం , వెంకటస్వామి, తివారి లు పాల్గొన్నారు

# జెఎన్‌టీయూ ఇన్నోవేషన్ డైరెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన రాంజీ

### ఆకాంక్ష ఫౌండేషన్ తరఫున సన్మానం



**కూకట్ పల్లి, ఏప్రియల్ 9, నవభూమి ప్రతినిధి:** జవహర్లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వ విద్యాలయం (జెఎన్‌టీయూ ) హైదరాబాద్‌కు చెందిన ప్రొఫెసర్ డాక్టర్ ఈ. రాంజీ ఇటీవల ఇన్నోవేషన్ డైరెక్టర్‌గా పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ నేపద్యంలో ఆయనను అభినందిస్తూ ఆకాంక్ష ఫౌండేషన్ తరఫున ఛైర్మన్ సిహెచ్ వి. రామారావు రాంజీ ఛాంబర్లో ప్రత్యేకంగా కలసి సన్మానించారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ. డాక్టర్ రాంజీ మితభాషి, మృదుస్వభావి మాత్రమే కాకుండా, పరిపాలనలోనూ, విద్యా రంగంలోనూ అనేక సంవత్సరాల అనుభవం ఉన్న వారు. మెకానికల్ ఇంజినీరింగ్ విభాగంలో హెడ్‌గా పని చేస్తూ, విద్యార్థుల ప్రగతికి నిరంతరం కృషి చేశారని తెలిపారు. ఇన్నోవేషన్ విభాగానికి డైరెక్టర్‌గా బాధ్యతలు చేపట్టడం అనేది విశ్వవిద్యాలయం అభివృద్ధికి ఒక మైలురాయి అని పేర్కొన్నారు. ప్రొ. రాంజీ కొత్త బాధ్యతలలో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్ష ఫౌండేషన్ తరఫున ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. వారు చేపట్టే ప్రతి కార్యం స్పష్టత, కార్యదీక్షతో ముందుకు సాగుతుందని నమ్మకంగా చెప్పగలము. ఇప్పటివరకు అనేక మంది విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దిన ఘనత ఆయనది అని రామారావు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆకాంక్ష ఫౌండేషన్ ఛైర్మన్ సిహెచ్ వి. రామారావుతో పాటు సీనియర్ జర్నలిస్టు నాయకులు, ఎర్ర యాకన్న, మురళి పాల్గొన్నారు

# నూతన సిసి రోడ్ల నిర్మాణానికి లెవెల్స్ పరిశీలించిన కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి!



**ఎల్బీనగర్ మనభూమిప్రతినిధి 09:ఏప్రిల్–** హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి నేడు ఏ ఈ హేము నాయక్ తో కలిసి డివిజన్లోని మహా గాయత్రీ నగర్ లో నూతన సిసిరోడ్ల నిర్మాణమునకు కాలనీ వాసులతో కలిసి లెవెల్స్ పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వీలైనంత త్వరగా సిసి రోడ్ల నిర్మాణ పనులు ప్రారంభించి, రాబోవు కాలంలో కాలనీవాసులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా లెవెల్స్ సరి చూసుకుంటూ సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టాలని వారు %రాజు% గారికి తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఎస్ సి మోర్చా ప్రధాన కార్యదర్శి పారంద మహేష్ కాలనీ అధ్యక్షులు లింగం ఈ కాలనీ వాసులో తదితరులు పాల్గొన్నారు





నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని సిరి విల్లాస్‌లోని స్విమ్మింగ్ పూలపై వెసిన షేడ్ గోడలను టౌన్ ప్లానింగ్ సిబ్బంది తుతమంత్రగాకూల్చివేశారు. నవభూమి/ కుత్బుల్లాపూర్,

# సప్తగిరిలో అంగరంగ వైభవంగా శ్రీ సీతారాముల రథయాత్ర

- రథయాత్ర ఊరేగింపులో పాల్గొన్న ఎమ్మెల్యే గాంధీ





**కూకట్‌పల్లి, ఏప్రిల్ 9, నవభూమి ప్రతినిధి:** శ్రీరామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకుని వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని సప్తగిరి కాలనీలో గల శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో శ్రీ సీతారాముల పట్టాభిషేక మహోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన రథయాత్ర కార్యక్రమం ఘనంగా జరగింది. ఈ రథయాత్ర ఊరేగింపులో ముఖ్య అతిథిగా పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి రథయాత్రను ప్రారంభించారు. ఆయనతో పాటు సీనియర్ నాయకుడు నాయినేని చంద్రకాంత్ రావు కూడా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ, పట్టాభిషేకం అనంతరం నిర్వహించిన రథయాత్ర సప్తగిరి, వివేకానంద నగర్ కాలనీలలోని ప్రధాన వీధుల్లో ఆధ్యాత్మిక ఉత్సాహంతో జరిగింది. రామనామంతో మార్మోగిన వీధుల్లో భక్తుల జల్లు వెల్లివిరిసిందని పేర్కొన్నారు. భక్తి శ్రద్ధలతో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనడం విశేషమన్నారు. ఈ కార్యక్రమంలో నాయినేని ప్రసాద్, చంద్రశేఖర్, హర్ష, ప్రదీప్ వంటి నాయకులతో పాటు మహిళలు, కార్యకర్తలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీ షీటర్లకి సీఐ కౌన్సెలింగ్

- నేర ప్రవృత్తిని వీడి సమాజంలో మంచి నడవడికతో కొనసాగాలి
- భవిష్యత్తును, కుటుంబాన్ని దృష్టిలో పెట్టుకొని మారాలని పిలుపు
- తొందరపాటులో చేసిన నేరాలతో కుటుంబ సభ్యులు సమాజంలో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది



**కూకట్‌పల్లి, ఏప్రిల్ 9, నవభూమి ప్రతినిధి :** బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీషీటర్లకు బుధవారం బాలానగర్ సీఐ నర్సింహా రాజు కౌన్సెలింగ్ నిర్వహించారు. రానున్న ముఖ్యమైన వేడుకల దృష్టిలో ఉంచుకొని బాలానగర్ పోలీస్ స్టేషన్ పరధిలో ఉన్న 5 మంది రౌడీషీటర్లకు, సస్పెక్ట్ షీటర్లకు బుధవారం బాలానగర్ పోలీస్ స్టేషన్ లో కౌన్సిలింగ్ చేపట్టారు. ఈ సందర్భంగా సీఐ నర్సింహా రాజు మాట్లాడుతూ... బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో రౌడీ షీటర్ల కదలికలను ఎప్పటికప్పుడు గుర్తిస్తున్నట్లు తెలిపారు. అంతేకాకుండా వీరిపై పోలీసు నిఘా కూడా ఉందని పేర్కొన్నారు. వచ్చే వేడుకలలో శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే వారిపై పీడీ యాక్ట్ పెట్టి జైలుకు తరలిస్తామని హెచ్చరించారు. గతంలో నేరాలకు పాల్పడిన వారు నేర ప్రవృత్తిని వీడి సమాజంలో మంచి నడవడికతో కొనసాగాలని, హుందాగా జీవించాలని సూచించారు. నేరస్తుల తొందరపాటులో నేరాలు చేసినా వారి కుటుంబ సభ్యులు సమాజంలో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు. నేరాలకు దూరంగా ఉంటూ మంచి ప్రవర్తన కలిగి ఉండాలని, భవిష్యత్తును, కుటుంబాన్ని దృష్టిలో పెట్టుకొని మారండని రౌడీ షీటర్లకు సీఐ హితవు పలికారు. ఇందులో ఎస్ఐలు రాంనారాయణ్, సరితా రెడ్డి, వినోద్ సిబ్బంది పాల్గొన్నారు

# తుర్కయాంజాల్ కమ్మగూడలో భూవివాదంలో తీవ్ర ఉద్రిక్తత

- కోర్టు తీర్పుతో భూయాజమాన్యం, ప్లాట్ల కొనుగోలు దారుల మధ్య ఘర్షణ
- రాళ్ళు రువ్వుకున్న ఇరువర్గాలు, పలువురికి గాయాలు
- బైక్ లకు నిప్పు.. భారీగా పోలీసుల మోహరింపు



**అబ్దుల్లాపూర్ మెట్, ఏప్రిల్ 9 (నవభూమి ప్రతినిధి):** తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని కమ్మగూడలో భూవివాదం నేపథ్యంలో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. భూవివాదంలో చెలరేగిన ఘర్షణ పరస్పరం రాళ్లదాడులకు, బైక్ లకు నిప్పంటించే వరకు దారితీసింది. వివరాల్లోకి వెళ్తే... కమ్మగూడలోని శివాజీ నగర్ ఫేస్2 సర్వే నెంబర్ 240, 241, 242లో 10.09 ఎకరాల భూమి విషయంలో ఓ మహిళకు అనుకూలంగా కోర్టు తీర్పునిచ్చింది. దీంతో ఆ భూమి తమదేనంటూ కొన్నాళ్లుగా అక్కడ ఆ మహిళ వర్గం కబ్జా తీసుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. ఇప్పటికే ఆ ప్రాంతంలో వెంచర్లు ఏర్పాటు కావడంతో పాటు ప్లాట్ల విక్రయాలు జరిగాయి. ప్లాట్లు కొనుగోలు చేసిన కొందరు ఇళ్లు కూడా నిర్మించుకున్నారు. దీంతో ప్లాట్లు, ఇళ్ల యజమానులకు, ఆ మహిళ వర్గానికి సంబంధించి భూవివాదం నడుస్తోంది. 10రోజుల క్రితం ప్లాట్లలో వేసిన కడీలను, ప్రీకాస్ట్ తో పాటు తాత్కాలిక నిర్మాణాలను కూల్చారు. ఈ క్రమంలో బుధవారం తెల్లవారుజామున మరోసారి తమకు కోర్టు నుంచి ఉత్తర్వులు ఉన్నాయంటూ పలువురు ప్లాట్ల కడీలు, ప్రీ కాస్ట్ గోడలను నిర్మించేందుకు యత్నించారు. దీంతో స్థానిక ప్రజలు, ప్లాట్ల



యజమానులు కబ్జాకు యత్నిస్తున్న వారిని అడ్డుకోవడంతో పరస్పరం రాళ్లు రువ్వుకున్నారు. ఇ ం ు వ ం ా ల ు ప్రతిఘటించడంతో తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. ఘటనలో రెండు బైకులకు నిప్పించడంతో పూర్తిగా దగ్ధం అయ్యాయి. ఆందోళనకారులు ఆర్టీసీ బస్సులపై సైతం రాళ్ళు రువ్వారు. ఈ ఘటనలో పలువురికి రాళ్ళు తగిలి స్వల్పంగా గాయాలయ్యాయి. స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున తిరగబడటంతో కబ్జాకు యత్నిస్తున్న వ్యక్తులు అక్కడి నుంచి పరారయ్యారు. సమాచారం అందుకున్న వనస్థలిపురం పోలీసులు భారీగా మోహరించి, ఇరువర్గాలను చెదరగొట్టి పరిస్థితులను అదుపులోకి తెచ్చారు. ఘర్షణ అనంతరం కూడా ఎలాంటి ఆవాంచని సంఘటన చోటుచేసుకోకుండా సంఘటన స్థలంలో భారీ భద్రత ఏర్పాటు చేశారు

## మల్లికార్జుననగర్‌లో రూ.42 లక్షలతో సిసి రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించిన కార్పొరేటర్



**మల్కాజిగిరి - నవభూమి ప్రతినిధి :** గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని మల్లికార్జున నగర్ లో 42 లక్షల వ్యయంతో నిర్మించనున్న సిమెంట్ రోడ్డు పనులను బుధవారం డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డివిజన్ పరిధిలో మౌలిక సదుపాయాల కల్పన కోసం అలుపెరుగని కృషి చేశామని అన్నారు. కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు మేకల రాము యాదవ్, మల్లికార్జున నగర్ అసోసియేషన్ ప్రతినిధులు వెంకటయ్య, అచ్యుత రావు, గోపాల్ రెడ్డి, వాసం శెట్టి శ్రీనివాస్, సత్యనారాయణ యాదవ్, బైరు అనిల్, వాసుదేవరావు పాల్గొన్నారు

## సింగిల్ యూస్ ప్లాస్టిక్ వాడే వారికి రు.8,500 పెనాల్టీ విధించిన మున్సిపల్ అధికారులు, తనిఖీ కోసం ప్రత్యేక టీమ్‌లు

**కుత్బుల్లాపూర్ - ఏప్రిల్ 9: (నవభూమి ప్రతినిధి)** భమున్సిపల్ కమీషనర్ ఎన్. వేంకటేశ్వర్ నాయక్ , సింగిల్ యూస్ ప్లాస్టిక్ బ్యాన్‌లో బాగంగా కిరాణాషాపులు హెూటల్స్, రెస్టారెంట్లు లలో సింగిల్ యూస్ ప్లాస్టిక్ 120 మైక్రోన్ కంటే తక్కువ ఉన్న ప్లాస్టిక్‌ను వాడవద్దని వివరించినారు, అదేవిధంగా స్పెషల్ టీంలను ఏర్పాటు చేసారు, ముఖ్యంగా సింగల్ యూస్ ప్లాస్టిక్ వాడే, కిరాణా షాపులు, హెూటల్స్ , చికెన్ మటన్ దుకాణాలపై రైడ్ చేసి సింగల్ యూస్ ప్లాస్టిక్ అమ్మేవారికి పెనాల్టీ విధించడం జరుగుతుంది, ఈరోజు మున్సిపల్ పరిధిలో సింగిల్ యూస్ ప్లాస్టిక్ వాడే వారికీ 8500/- పెనాలిటి విధించినారు, ప్లాస్టిక్ బదులు అందరూ జూటు బ్యాగులు చేతి కర్ర సంచులు వాడాలని సూచించినారు, ఈ కార్యక్రమంలో మేనేజర్ బి లక్ష్మయ్య, సానిటరీ ఇన్స్పెక్టర్ కే అంజయ్య, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ పి సాత్విక్, వార్డ్ ఆఫీసర్లు, జవాన్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు







# రాజ్యాంగ పరిరక్షణ కోసం కూకట్‌పల్లిలో కాంగ్రెస్ పార్టీ నాయకుల పాదయాత్ర

- ఘనంగా జైబాపు జైభీమ్ జైసంవిధాన్ కార్యక్రమం
- కేంద్ర హెూం మంత్రి అమీషా చేసిన వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకొని క్షమాపణ చెప్పాలని డిమాండ్
- మోడీ పాలనలో సామాన్యుడు బతికే పరిస్థితి లేదు

**కూకట్‌పల్లి, ఏప్రిల్ 9, నవభూమి ప్రతినిధి :** రాజ్యాంగ పరిరక్షణ తమ ధ్యేయమని రాజ్యాంగ మార్పులు ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించబోమని కాంగ్రెస్ నాయకులు తేల్చి చెప్పారు. ఏఐసిసి ఇచ్చిన జై బాపు, జై భీమ్, జై సంవిధాన్, కార్యక్రమాన్ని బుధవారం కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ ఆధ్వర్యంలో కెపిహెచ్బి కాలనీ లో ఘనంగా నిర్వహించారు. ముందుగా కాలనీ రోడ్ నెంబర్ వన్ లో ఉన్న గాంధీజీ విగ్రహానికి కాంగ్రెస్ నాయకులు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అక్కడినుంచి కాలనీ రమ్య గ్రౌండ్ వరకు పెద్ద ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న కార్యక్రమం ఇంచార్జ్ ఉజ్మా షకీలా, మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు సింగిరెడ్డి హరి వర్ధన్ రెడ్డి, మల్కాజ్గిరి పార్లమెంటు ఇన్చార్జి పట్నం సునీత రెడ్డి కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ శ్రీ బండి రమేష్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉజ్మా షకీలా మాట్లాడుతూ రాజ్యాంగ పరిరక్షణ తమ ధ్యేయమన్నారు. మహాత్మా గాంధీని రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ అవమానిస్తూ కేంద్ర హెూం మంత్రి అమీషా చేసిన వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకొని క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. మోడీ పాలనలో సామాన్యుడు బతికే పరిస్థితి లేదని ధ్వజమెత్తారు. రాజ్యాంగ పరిరక్షకులు గా ఉండాల్సిన మోడీ రాజ్యాంగాన్ని మారుస్తానని చెప్పడం హాస్యాస్పదమన్నారు. ఈ కార్యక్రమం తో పాటు కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను తెలంగాణ వ్యాప్తంగా ఇంటింటికి తీసుకెళ్తామన్నారు. సంవత్సరం పాటు కొనసాగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు టిపిసిసి అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగం, ఏ బి బ్లాక్ పట్లోళ్ల నాగిరెడ్డి, తూము వేణు, కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, దండగులు యాదగిరి, పుష్ప రెడ్డి, ప్రతాప్ రెడ్డి, మరియు డివిజన్ అధ్యక్షులు, బ్లాక్ మహిళా అధ్యక్షురాలు, డివిజన్ మహిళ అధ్యక్షురాలు, కాంగ్రెస్ యూత్ నాయకులు, ఎన్ ఎస్ యు ఐ, మరియు సీనియర్ నాయకులు, ఎస్సీ సెల్ మరియు బీసీ సెల్ నాయకులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మహిళా నాయకురాలు, కాంగ్రెస్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.










## రాజ్యాంగ పరిరక్షణకు కూకట్‌పల్లిలో రిలే పాదయాత్ర

- జై బాపూ జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలు



**కూకట్‌పల్లి, ఏప్రిల్ 9, నవభూమి ప్రతినిధి :** జై బాపూ జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా కూకట్పల్లి నియోజకవర్గంలో రాజ్యాంగ పరిరక్షణకు సంబంధించి రిలే పాదయాత్ర నిర్వహించారు. బీ బ్లాక్‌లోని కెపిహెచ్బి 114 డివిజన్ అధ్యక్షుడు ప్రవీణ్, బాలాజీనగర్ 115 డివిజన్ అధ్యక్షుడు కృష్ణ రాజ్ పుత్ ల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం గురువారం నిర్వహించారు. కూకట్పల్లి నియోజకవర్గ ఇంచార్జ్ బండి రమేష్ అధ్యక్షతన రోడ్ నంబర్ 1 వద్ద గాంధీ విగ్రహం నుండి రమ్యగ్రౌండ్ చౌరస్తా వరకు నిర్వహించిన ఈ రిలే పాదయాత్రకు కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రముఖ నాయకులు హాజరయ్యారు. ముఖ్య అతిథులుగా కూకట్పల్లి నియోజకవర్గ కోఆర్డినేటర్ ఉజ్మా షాకీర్, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడు హరివర్ధన్ రెడ్డి, మల్కాజిగిరి పార్లమెంట్




ఇంచార్జ్ పట్నం సునీత మహేందర్ రెడ్డి, టీపీసీసీ అధికార ప్రతినిధి డాక్టర్ సత్యం శ్రీరంగం పాల్గొన్నారు. అలాగే ఈ కార్యక్రమంలో కూకట్పల్లి మాజీ అధ్యక్షుడు షేరీ సతీష్ రెడ్డి, బీ బ్లాక్ నాయకుడు తూము వేణు, ఏ బ్లాక్ నాయకుడు నాగిరెడ్డి, సీనియర్ నాయకులు ప్రతాపరెడ్డి, జెట్టి సునీల్ యాదవ్, ప్రకాష్ ముదిరాజ్, మేకల మైకేల్, ఫణిదర్, వినయ్ తూము, సంతోష్, రఘు, సతీష్ గౌడ్, రమేష్ ముదిరాజ్, మహేష్ యాదవ్, మస్తాన్ రెడ్డి, కలికోట శంకర్, సలీం, లక్ష్మణ్, దేవసహాయం, రేష్మ, సంధ్య, మారుతి, నర్సింహా, యాదగిరి, చారి, రాజేష్ గౌడ్, శ్రీకాంత్, రమేష్ తదితరులు పాల్గొన్నారు. కూకట్పల్లి నియోజకవర్గంలోని అన్ని డివిజన్ల అధ్యక్షులు, మహిళా కాంగ్రెస్, యువజన కాంగ్రెస్, ఎన్.ఎస్.యు.ఐ, ఇతర అనుబంధ విభాగాల నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొని పాదయాత్రను విజయవంతంగా నిర్వహించారు. భారత రాజ్యాంగాన్ని రక్షించుకునే బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందని, సమానత్వం, స్వేచ్ఛ వంటి విలువలను ప్రతిఫలించే రాజ్యాంగాన్ని సాధనలో పాటించాలనే సందేశాన్ని ఈ యాత్ర ద్వారా వెల్లడించామని నిర్వాహకులు తెలిపారు.

## శంషాబాద్ ఎయిర్పోర్ట్ నుంచి ఉమ్రాకు బయలుదేరిన ముస్లిం సోదరులు




**రాజేంద్రనగర్ నవభూమి ప్రతినిధి ఏప్రిల్ 9–** 15 పాటు ప్రత్యేక ప్రార్దనలు చేసేందుకు 50 మంది ఇస్లామిక్ మతస్తులు ఉమ్రా బయలుదేరారు .ఈ రోజు ఉదయం శంషాబాద్ ఎయిర్ పోర్ట్ నుండి బయలుదేరిన వారికి కుటుంబ సభ్యులు విడ్కోలు పలికారు. భారతదేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన యాత్రికులు ఈ గ్రూప్ లో ఉన్నారు. యాత్రికుల్లో మొదటిసారి కాకూండా రెండోసారి ఉమ్రా చేసేవారు కూడా ఉన్నారు. ఉమ్రా యాత్ర చెయ్యాలంటే భగవంతుని కృప ఉండాలని అల్ మీజాన్ టూర్స్ అండ్ ట్రావెల్స్ మేనేజింగ్ డైరెక్టర్ ఆఫీస్ మహమ్మద్ ఫయాజ్ అలీ తెలిపారు. 50 మంది ప్రయాణికులతో బయలుదేరిన అయన వారికి ప్రత్యేక ఐడి కార్డులు,భ్యాగులు ఇచ్చారు. తాను యాత్రకు తీసుకెళ్లే వారిని ప్రత్యేకంగా చూసుకుంటానని తెలిపారు. చివరిసారిగా యాత్ర చేసినప్పుడు కుండాపోత వర్షం పడుతున్నా వర్షంలో ప్రార్థనలు చేశారని తెలిపారు. దైవ అజ్ఞా ఉంటే ఏదికూడా తమకు అడ్డుకాదని తెలిపారు. అఫేస్ మహమ్మద్ ఫయాజ్ అలీ. అల్ మీజాన్ టూర్స్ అండ్ ట్రావెల్స్ మేనేజింగ్ డైరెక్టర్.

## సిపిఐ ఆధ్వర్యంలో గ్యాస్ ధరలు పెంచినందుకు నిరసనగా ధర్నా



**అల్వాల్, నవభూమి ప్రతినిధి, ఏప్రిల్ 9 :** కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ ప్రజా వ్యతిరేక విధానాలు నిరసిస్తూ పెంచిన వంట గ్యాస్ డీజిల్ పెట్రోల్ ధరలను తగ్గించాలని యాప్రాల్ మెయిన్ రోడ్ నరేంద్ర మోడీ దిష్టిబొమ్మ దహనం చేయడం జరిగింది. సిపిఐ పార్టీ అల్వాల్ మండల సమితి ఆధ్వర్యంలో బుధవారం మండల కార్యదర్శి కే సహదేవ్ మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలు నిరసిస్తూగ్యాస్ పెట్రోల్ డీజిల్డ ధరలుపెంచి పేద లా మధ్య తరగతి ప్రజలను పైన భారం మోపుతున్నారని తీవ్రంగా ఖండించారు బిజెపి ప్రభుత్వం మతకల్లోలా లు సృష్టిస్తూ ఆర్ఎస్ఎస్ భావజాలాన్ని సృష్టిస్తున్నారు కులాల మధ్య మతాల మధ్య గందరగోళ వాతావరణంరే ఎత్తుతున్నారు మోడీ ప్రభుత్వాన్ని గద్వేదించేంతవరకు పోరాటం ఆగదనిడిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు జంగయ్యమండల సహాయ కార్యదర్శి పి చంద్రయ్య కార్యదర్శి నర్సింలు యాప్రాల్ శాఖ కార్యదర్శి వై వెంకటేష్ బి నరేంద్ర చారి ఏ బాబు విజయ్ కుమార్ టి కృష్ణ ఎం కొండయ్య రమేష్ సాయిలు తదితరులు పాల్గొన్నారు

## వంట గ్యాస్ ధర పెంపు పేద ప్రజలకు పెనుముప్పు

### ఖాళీ సిలిండర్లతో మాస్ లైన్ ఆధ్వర్యంలో నిరసన

**జూలూరుపాడు,ఏప్రిల్ 09 (నవభూమి ప్రతినిధి)** వంట గ్యాస్ ధరలను పెంచి కేంద్ర ప్రభుత్వం దేశ ప్రజలను దగా చేస్తోందని,పేదలపై పన్నులు పెంచుతూ సంపన్నులకు రాయితీలు ప్రకటిస్తూ నయా వంచన పాలన చేస్తున్నారని సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జాటోత్ కృష్ణ తీవ్రంగా విమర్శించారు. బుధవారం మండల కేంద్రంలో కొమురం భీమ్ చౌరస్తా లో వంట గ్యాస్ పై ధరల పెంపనకు నిరసనగా రాష్ట్రవ్యాప్త ఆందోళనలో భాగంగా నిరసన గా ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు

## తనపై వచ్చిన తప్పుడు వార్త కథనాలను ఖండించిన గాదె శివ చౌదరి

**కూకట్‌పల్లి, ఏప్రిల్ 09, (నవభూమి ప్రతినిధి) :** తాను రాజకీయంగా ఎదుగుతున్న అనే దురుద్దేశంతో నాపై కేసు నమోదు అయిందని తప్పుడు కథనాలను కాంగ్రెస్ నాయకుడు గాదె శివ చౌదరి ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉన్నత విద్యావంతుడైనప్పటికీ నిస్వార్ధంగా ప్రజాసేవలో ఉన్నానన్నారు. నా కన్నా చిన్న, పెద్ద ప్రతి ఒక్కరిని అన్న, అక్క అంటూ సంబోధిస్తూ ముందుకు సాగుతున్నానన్నారు. నిత్యం నాయకులకు, ప్రజలకు, అధికారులకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల విషయంపై ముందడుగు వేస్తూ, ప్రజా సమస్యలను పరిష్కారం కోసం నా వంతుగా కృషి చేస్తున్న. పేద, ధనిక, కులం, మతం తేడా లేకుండా పనిచేస్తున్నానని తెలిపారు. నేను నిత్యం కలిసి పనిచేసేది జిల్లా, రాష్ట్ర, బ్లాక్ స్థాయి మహిళా నాయకురాలు తోనే. నేను తప్పు చేస్తే వారుతో కలిసి పని చేసే అవకాశం నాకు ఎందుకుంటుందన్నారు. రాజకీయంగా ఎదుగుదల చూసి కొంతమంది ఓర్వలేక టిఆర్ఎస్ కార్యకర్తలు కొంతమంది కాంగ్రెస్ లో ఉన్న బీఆర్ఎస్ కార్యకర్తలు నాపై తప్పుడు ప్రచారాలకు పూనుకున్నారు. నాపై చేసిన తప్పుడు



వెనకాడేది లేదని హెచ్చరించారు

ఆరోపణలను ఖండిస్తున్నానని, నాపై ఏ విధమైన కేసు నమోదు లేదన్నారు. నేను ఏ మహిళలను కించ పరచలేదన్నారు. ఎందుకంటే, నేను పని చేస్తుంది మహిళా కాంగ్రెస్ సీనియర్ నాయకులతో.. నా తప్పు ఉంటే మొదటి ఖండించేది మా అక్కలే అని స్పష్టం చేశారు. తప్పుడు వార్తలు ప్రచారాలు చేస్తున్నారని, మీడియా మిత్రులు సంయమనం పాటించి వాస్తవాలు రాయవలసిందిగా కోరారు. తప్పుడు ప్రచారం చేసే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకునేందుకు

## తెలంగాణలో చదువుతున్న ఆంధ్ర విద్యార్థులకు సకాలంలో ఫీజు రీయింబర్స్‌మెంట్ వచ్చేలా చర్యలు తీసుకోవాలి

■ **జేఎన్‌టియు స్టూడెంట్స్ ప్రొటెక్షన్ ఫోరం**

**కూకట్‌పల్లి, ఏప్రిల్ 09, (నవభూమి ప్రతినిధి) :** తెలంగాణ రాష్ట్రంలో చదువుతున్న ఆంధ్రప్రదేశ్ విద్యార్థులకు సకాలంలో ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ లభించేలా చర్యలు తీసుకోవాలని స్టూడెంట్స్ ప్రొటెక్షన్ ఫోరం ఆధ్వర్యంలో బుధవారం జనసేన పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. శంకర్ గౌడ్‌ను వారి నివాసంలో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థి నాయకుడు పూల. అరవింద్ కుమార్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ విద్యార్థులు ఓపెన్ కాంపిటీషన్ ద్వారా జేఎన్టీయూహెచ్, ఉస్మానియా వంటి విద్యాసంస్థల్లో అడ్మిషన్లు పొందుతున్నా, ఫీజు రీయింబర్స్మెంట్ ప్రక్రియలో అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారన్నారు. జ్ఞానభూమి ద్వారా దరఖాస్తు చేసిన తరువాత, ప్రతి విద్యార్థి తాను చెందిన కుల సంక్షేమ శాఖకు స్వయంగా దరఖాస్తు సమర్పించాల్సిన పరిస్థితి ఉందన్నారు. విద్యార్థులు ఆర్థికంగా, శారీరకంగా కష్టపడుతున్నారు. కొన్ని సందర్భాల్లో ఫీజు మొత్తమంతా విడుదల కావడంలేదు. 50 వేలు ట్యూషన్ ఫీజు ఉన్నా 30 వేలు మాత్రమే అందుతోంది. కొంతమందికి అది కూడా లభించడంలేదు, అన్నారు. తెలంగాణలో చదువుతున్న ఆంధ్ర విద్యార్థుల అప్లికేషన్లు తెలంగాణ ప్రభుత్వం నుంచే ప్రాసెస్ చేసి, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి పంపించే విధంగా వ్యవస్థను ఏర్పాటు చేయాలి. తద్వారా విద్యార్థులు గందరగోళానికి లోనవకుండా సులభంగా ప్రయోజనాలు



పొందగలుగుతారు, అని ఫోరం ప్రతినిధులు పేర్కొన్నారు. ఈ అంశాన్ని రాష్ట్ర అధ్యక్షుడు శంకర్ గౌడ్ ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్లతానని హామీ ఇచ్చారు. విద్యార్థుల సమస్యలను పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకుడు మాధవరెడ్డి, విద్యార్థి నాయకులు రాహుల్ నాయక్, శివ కృష్ణ, జవాజీ దిలీప్ తదితరులు పాల్గొన్నారు

## ఎల్లమ్మ బండ అంబేద్కర్ నగర్ నివాసికి కొల్లూరులో డబుల్ బెడ్రూమ్ ఇల్లు

■ **గృహప్రవేశంలో పాల్గొన్న బిఆర్ఎస్ సీనియర్ నేత ఎర్రబెల్లి సతీష్ రావు**



**కూకట్‌పల్లి, ఏప్రిల్ 9, నవభూమి ప్రతినిధి :** 124వ డివిజన్లోని ఎల్లమ్మ బండ అంబేద్కర్ నగర్ కు చెందిన జీడిమళ్ల లక్ష్మి గత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ద్వారా డబుల్ బెడ్రూమ్ హౌసింగ్ పథకం కింది కొల్లూరు ప్రాంతంలో బ్లాక్



నం.94లో గృహాన్ని పొందారు. ఈ సందర్భంగా, బుధవారం జరిగిన గృహప్రవేశ కార్యక్రమంలో భారత రాష్ట్ర సమితి సీనియర్ నాయకుడు ఎర్రబెల్లి సతీష్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎర్రబెల్లి సతీష్ రావు మాట్లాడుతూ...పేదలకు గృహాలను అందించడం ద్వారా వారి జీవన ప్రమాణాలు మెరుగుపడతాయన్నారు. గత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు నాయకత్వంలో పేదల కోసం డబుల్ బెడ్రూమ్ హౌసింగ్ పథకాన్ని ప్రారంభించిందని, ఈ పథకం ద్వారా, కొల్లూరు ప్రాంతంలో 15,660 గృహాలు నిర్మించబడ్డాయి, ఇవి సుమారు 60,000 మందికి ఆశ్రయం కల్పించాయని గుర్తు చేశారు.

# మానవసేవే మాధవసేవ : కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్





**కంటోన్మెంట్, నవభూమి ప్రతినిధి, ఏప్రిల్ 9** : ఎండాకాలంలో ప్రజలకు స్వచ్ఛమైన చల్లని మనిషి నీరు ఉచితంగా అందించేందుకు వార్డ్ 7, తిరుమలగిరి టీచర్స్ కాలనీ మరియు లాల్ బజార్ బస్ స్టాప్ లో సీనియర్ కాంగ్రెస్ లీడర్ నాగినేని సరిత ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వాటర్ క్యాంప్ లు ప్రారంభించడం జరిగింది. కంటోన్మెంట్లో విస్తృతంగా చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని దాతలకు పిలుపునిచ్చారు వేసవికాలంలో ప్రజలకు మంచినీరు అందించడానికి కాంగ్రెస్ నాయకులు కంటోన్మెంట్ వ్యాప్తంగా వాటర్ క్యాంపులు ఏర్పాటు చేసి దాహం తీర్చడాన్ని అభినందించడం తో పాటు మరింతమంది ముందుకు వచ్చి ఇలాంటి సేవా కార్యక్రమాలలో పాల్గొనాలని పిలుపునివ్వడం జరిగింది.

# మల్లంపేట్ కొత్త కుంట చెరువులో డ్రేనేజీ మురికి నీరు కలుగకుండా చర్యలు తీసుంటాం: ఇరిగేషన్ అధికారులు

**కుత్బుల్లాపూర్ - ఏప్రిల్ 9:(నవభూమి ప్రతినిధి)** మల్లంపేట గ్రామంలో కొత్తకొండ చెరువు చందన్ చెరువు నిజాంపేట్ కార్పొరేషన్ నుండి డ్రైనేజీ వచ్చి కొత్త కుంట చెరువులో చెరువులో కలవడం జరుగుతుంది ఈ యొక్క డ్రైనేజీ రావడం వలన 23వ వార్డులో ప్రజలందరికీ చాలా ఇబ్బంది అవుతుంది కాబట్టి ఇరిగేషన్ డి గారిని ఇరిగేషన్ మున్సిపల్ అయ్యగారు విజిట్ చేయడం జరిగింది. ఈ చెరువులో డ్రైనేజ్ పడకుండా మంచినీళ్లు పడాలని వారిని కోరడం జరిగింది. పరిష్కారం శుక్రవారం రోజున ఇరిగేషన్ డిపార్ట్మెంట్ మరో ఎమ్మార్వో డిపార్ట్మెంట్ మున్సిపల్ కమిషనర్ డిపార్ట్మెంట్ అందరూ వచ్చి పరిష్కారం చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది ఇట్లు నెంబర్ ఆంజనేయులు ముదిరాజ్ తెలిపారు







# ఐస్‌క్రీమ్ ఫ్లేవర్ గుర్తించండి, రూ. 3 లక్షలు గెల్చుకోండి

- ఏప్రిల్ 27న హై బిజ్ టీవీ ది గ్రేట్ ఇండియన్ ఐస్ క్రీమ్ టేస్టింగ్ ఛాలెంజ్
- కర్టెన్ రైజర్ ఈవెంట్ లో పాల్గొన్న హీరోయిన్ కావ్య కల్యాణ్ రామ్
- హాజరైన బిగ్ బాస్ ఫేమ్ శ్వేత వర్మ, యాక్టర్ సమీర్



**హైదరాబాద్, 09 ఏప్రిల్ (నవభూమి):** ఐస్ క్రీమ్ లవర్స్.. మీరు ఎంతగానో ఎదురు చూస్తున్న హై బిజ్ టీవీ ది గ్రేట్ ఇండియన్ ఐస్ క్రీమ్ టేస్టింగ్ ఛాలెంజ్ మళ్లీ వచ్చేస్తోంది. ఏప్రిల్ 27న ప్రోగ్రాం జరుగబోతోంది. ఈ నేపథ్యంలో కర్టెన్ రైజర్ ఈవెంట్ ను గ్రాండ్ గా నిర్వహించారు. హైదరాబాద్ ఎర్రమంజిల్ మెట్రో స్టేషన్ పక్కన ఉన్న ప్రీమియా మాల్ వేదికగా దీన్ని చేపట్టారు. హీరోయిన్ కావ్య కల్యాణ్ రామ్, బిగ్ బాస్ ఫేమ్ శ్వేత వర్మ, యాక్టర్ సమీర్ ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. వారితో పాటు సుహాస్ బి. శెట్టి (ఫౌండర్ %డ% సీఈవో, ఆర్గానిక్ క్రీమరీ బై ఐస్ బర్గ్ ఐస్ క్రీమ్స్), ఎం. రాజ్ గోపాల్ (మేనేజింగ్ డైరెక్టర్ - హై బిజ్ టీవీ %డ% తెలుగు నౌ), డాక్టర్ జె. సంధ్యారాణి (మేనేజింగ్ డైరెక్టర్ - హై బిజ్ టీవీ ఎల్.ఎల్.పి) తదితరులు పాల్గొన్నారు. మీడియా సమావేశంలో వివరాలను వెల్లడించారు. ది గ్రేట్ ఇండియన్ ఐస్ క్రీమ్ టేస్టింగ్ ఛాలెంజ్ ను హై బిజ్ టీవీ గత రెండేళ్లుగా నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే..! ఈ సారి జరుగబోయేది 3వ ఎడిషన్. ఇందులో పాల్గొని.. కళ్లకు గంతలు కట్టుకుని ఐస్ క్రీమ్ టేస్ట్ చేసి దాని ఫ్లేవర్ చెప్పాల్సి ఉంటుంది. అలా ఎవరు ఎక్కువగా గెస్ చేస్తే వాళ్లే విజేతలుగా నిలుస్తారు. ఫస్ట్ ప్రైజ్ విన్నర్ లక్ష రూపాయలు గెలుచుకోవచ్చు. సెకండ్ ప్లేస్ లో నిలిస్తే 50 వేలు దక్కుతాయి. 3వ బహుమతిగా 25 వేలు అందిస్తారు. అలాగే 25 మంది లక్కీ డ్రా విన్నర్స్ ను కూడా ఎంపిక చేస్తారు. ది గ్రేట్ ఇండియన్ ఐస్ క్రీమ్ టేస్టింగ్ ఛాలెంజ్ కు ఐస్ బర్గ్ ఐసీ క్రీమ్స్ ఆధ్వర్యంలోని ఆర్గానిక్ క్రీమరీ సహకారాన్ని అందిస్తోంది. ఏప్రిల్ 27న ఎర్రమంజిల్ మెట్రో స్టేషన్ పక్కన ఉన్న ప్రీమియా మాల్ లో ఈ కాంపిటీషన్ జరుగుతుంది. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు కొనసాగుతుంది. ఈ పోటీలో పాల్గొనే వాళ్లు 250 రూపాయల ఎంట్రీ ఫీజు చెల్లించాల్సి ఉంటుంది. అందులో 100 రూపాయల విలువచేసే ఐస్ క్రీమ్ వోచర్ ను రీడిమ్ చేసుకోవచ్చు. ఇక, కర్టెన్ రైజర్ లో భాగంగా హాజరైన గెస్ట్ లు కళ్లకు గంతలు కట్టుకుని.. ఐస్ క్రీమ్ టేస్ట్ చేసి.. ఫ్లేవర్ ఏంటో చెప్పారు. అక్కడున్న వారిని ఇదెంతగానో ఆకట్టుకుంది. మరి మీరు కూడా ఏప్రిల్ 27న జరిగే ది గ్రేట్ ఇండియన్ ఐస్ క్రీమ్ టేస్టింగ్ ఛాలెంజ్ లో పాల్గొనాలనుంటే వెంటనే ఆన్ లైన్ లో రిజిస్టర్ అవండి. కర్టెన్ రైజర్ కు సంబంధించిన మరిన్ని వివరాల కోసం 8008574747 నంబర్ లో సంప్రదించండి

# రోడ్డును పడ్డ గ్రామపంచాయతీ వర్కర్లు

- కనీస వేతనం లేనందు వలన కొట్టుమిట్టు లాడుతున్న గ్రామపంచాయతీ సిబ్బంది






**రాజేంద్రనగర్ నవభూమి ప్రతినిధి ఏప్రిల్ 9** - శంషాబాద్ మండలంలోని పెద్దసాపూర్ గ్రామపంచాయతీలో గ్రామపంచాయతీ సిబ్బందికి గత ఐదు నెలల నుంచి జీతాలు సరైన రోడ్డున పడ్డారు బుధవారం రోజున పెద్దసాపూర్ గ్రామపంచాయతీ దగ్గర గ్రామపంచాయతీ సిబ్బంది ధర్నాకు దిగారు సిబ్బంది మాట్లాడుతూ ప్రతిరోజు గ్రామం పరిశుభ్రంగా ఉండాలంటే మేము చేసే పని ముఖ్యమని ఆవేదన చెందారు డ్రైనేజీ పన్నులతో పాటు పొడి చెత్త తడి చెత్త తీసివేయడంతో గ్రామాన్ని ఎప్పటికీ అప్పుడే పరిశుభ్రంగా ఉంచుతాం అటువంటిది మాకు ప్రభుత్వం గత ఐదు నెలల నుంచి కనీస వేతనం రాకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు తమ కుటుంబ మనుగడకు కావాలి మేము బ్రతికేదేలాని ఆవేదన వ్యక్తం చేశారు కనుక ప్రభుత్వం వెంబడే స్పందించి వర్కర్లకు వేతనాలు అందజేయాలని నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధి చెక్కల ఎల్లయ్య మాట్లాడుతూ గ్రామాలలో ప్రతిరోజు పరిశుభ్రంగా ఉంచేది గ్రామపంచాయతీ సిబ్బంది వారు తమ కుటుంబ పోషణ కోసం సరైన వేతనాలు లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు కనుక వెంబడే ఈ యొక్క సమస్యను ప్రభుత్వం పరిష్కరించి గ్రామ పంచాయతీలో ఉన్న వర్కర్లకు వెంబడే వేతనాలు అందజేయాలని కోరారు

# పేదవాడి సంక్షేమం కోసం సన్న బియ్యం పంపిణీ పథకం

- కూకట్‌పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్





**కూకట్‌పల్లి, ఏప్రిల్ 09, (నవభూమి ప్రతినిధి) :** తెలంగాణ ప్రభుత్వం పేదవాడి సంక్షేమాన్ని లక్ష్యంగా చేసుకొని సన్న బియ్యం పంపిణీ పథకాన్ని ప్రారంభించిందని కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ అన్నారు. బుధవారం సన్న బియ్యం లబ్ధిదారుడు బాలనగర్ కు చెందిన రవి ముదిరాజ్ ఆహ్వానం మేరకు బుధవారం బండి రమేష్ తో పాటు మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు రవి గృహంలో సన్న బియ్యం భోజనాన్ని చేశారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ దేశంలోనే ఎక్కడా లేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశపెట్టారన్నారు.ప్రతి పేదవాడికి ప్రాణమైన ఆహారాన్ని అందించాలని లక్ష్యంతో సన్న బియ్యం పథకం ప్రారంభించారని, ఇది దేశంలోనే మొట్టమొదటిది అని అన్నారు. సన్న బియ్యం పథకం ద్వారా లబ్ధి పొందుతున్న ప్రతి పేదవాడి ముఖంలో ఆనందం వ్యక్తమవుతోంది అన్నారు. ఈ కార్యక్రమంలో పుష్ప రెడ్డి ,శ్రీకాంత్ పటేల్, శివకుమార్ గౌడ్, మధుసూదన్, లక్ష్మయ్య, శివ చౌదరి, రమణ, తదితరులు పాల్గొన్నారు

# భారీ అక్రమ షెడ్డుల కూల్చివేతలు




**నవభూమి/ కుత్బుల్లాపూర్–** దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలో నేటి బౌరంపేట్ ప్రధాన రహదారి పక్కన కే ఎల్ యూనివర్సిటీ ఎదురుగా నిర్మితమవుతున్న భారీ అక్రమ షెడ్డులను దుండిగల్ మున్సిపల్ టౌన్ ప్లానింగ్ సిబ్బంది జేసిబితో కూల్చి వేశారు.

# పిజె కుటీరం ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చలివేంద్రాన్ని ప్రారంభించిన సిఐ



**కుత్బుల్లాపూర్: ఏప్రిల్ 9(నవభూమి ప్రతినిధి)** వేసవి తాపాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రజలకు చల్లటి త్రాగునీరు అందించడమే లక్ష్యంగా పి. జె. కుటీరం ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం కైలాష్ హిల్స్ కమాన్ వద్ద ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా జగద్గిరిగుట్ట సిఐ విచ్చేసి చలివేంద్రాన్ని ప్రారంభించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల దాహార్తి తీర్చడమే లక్ష్యంగా ఏర్పాటు చేసిన చలివేంద్రం ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు, ఎస్. ఐ.అప్పారావు మాట్లాడుతూ యువత సమాజిక సేవా కార్యక్రమాలలో ముందు ఉండాలి అని ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో చేయాలని పిజి కుటీరం ఫౌండేషన్ సభ్యుల సేవలను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు వాసాల సాయితేజ, ముత్యపాగ శ్రీశైలం,నామా మోహన్, శ్రీకాంత్, ప్రవీణ్ రెడ్డి, దుర్గా తో పాటు ధాత రంజిత్ రెడ్డి, స్థానిక విలేకరులు వాసాల బాలరాజ్, ఎల్లంపల్లి నర్సింహులు, రాగాల ఆనంద్, జెల్ల శివ, గోపిశెట్టి అనిల్, సోమిరెడ్డి,బబ్లూ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి: ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు

**కుత్బుల్లాపూర్– ఏప్రిల్ 9:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం దుందిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, వివిధ కాలనీల సభ్యులు, సంఘ సభ్యులు మరియు తదితరులు మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ని కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసారు.ఈ సందర్భంగా పలు సమస్యలు పరిష్కరించాలని విన్నవించారు. వారు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలిపారు. అదేవిధంగా పలు ప్రాంతాల్లో జరగబోయే శుభకార్యక్రమాల వేడుకల్లో పాల్గొనాలని పలువురు ఆహ్వాన పత్రికలను అందజేశారు.




# ఘనంగా యోగ శిక్షణా తరగతులు ప్రారంభం





**వనస్థలిపురం–నవభూమి:** శ్రీ షిరిడి సాయి అష్టాంగ యోగశిక్షణ తరగతులు వనస్థలిపురం ప్రశాంత్ నగర్ లో ఉన్నటువంటి శ్రీశ్రీశ్రీ కనకదుర్గ దేవాలయం హాల్ నందు ఘనంగా ప్రారంభించడం జరిగింది. ఈ యోగ శిక్షణా తరగతుల జ్యోతి ప్రజ్వల కార్యక్రమాన్ని దేవాలయం యొక్క అధ్యక్షులు సంరెడ్డి భుజంగారెడ్డి వైస్ చైర్మన్ బాదం జగదీశ్వర్ జాగృతి అభ్యుదయ సంఘం చైర్మన్ భావన శ్రీనివాస్ శ్రీ నరేందర్ గురూజీ యోగసేవరత్న స్వధర్గయోగి ఇస్మాయిల్ గురూజీ చేతుల మీదుగా జ్యోతి ప్రజ్వలన గావించడం జరిగింది. అనంతరం యోగ సాధకులకు వ్యాయామాలు ప్రాణాయామాలు సాధన చేయించారు ఈ శిక్షణ ప్రతిరోజు ఉదయం ఐదు గంటల 30 నిమిషాలకు మరియు సాయంత్రం 6 గంటలకు రెండు విడుదలగా అందజేయడం జరుగుతుందని ఈ శిక్షణలో మిరియాల కషాయం మునగాకు సూపు పచ్చికూరలతో చేసిన అమృత ఆహారం అందించడం జరుగుతుందని గురూజీ తెలిపారు. ఇటీవల కాలంలో గుండె జబ్బులకు సంబంధించినటువంటి సమస్యలు ఎక్కువ అవ్వడంతో వాటికి ఊపిరితిత్తులకు సంబంధించినటువంటి సాధనా పద్ధతులను కొత్తగా నేర్పించుతున్నారు. ఈ శిక్షణలో వనస్థలిపురంలోని స్త్రీ పురుషులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. సం రెడ్డి భుజంగ రెడ్డి మాట్లాడుతూగత 20 సంవత్సరాలుగా యోగ శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుందని వారు చేసే మంచి కార్యక్రమానికి మా దేవాలయం తరఫున ఉచితంగా యోగ శిక్షణా తరగతులకు ప్రాంగణాన్ని ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీశ్రీశ్రీ కనకదుర్గ దేవాలయం అధ్యక్షులు సం రెడ్డి భుజంగారెడ్డి వైస్ చైర్మన్ బాదం జగదీశ్వర్ జాగృతి అభ్యుదయ సంఘం చైర్మన్ శ్రీ భవన శ్రీనివాస్ ప్రముఖ యోగా గురువు దుగ్యాల నరేందర్ శ్రీ ఇస్మాయిల్ గురూజీ మోహన్ యోగ సాధకులు పాల్గొన్నారు. మరిన్ని వివరాలకు 9603256572 నెంబర్ ని సంప్రదించవలసిందిగా తెలిపారు

# ఎల్లమ్మ బండ అంబేద్కర్ నగర్ నివాసికి
# కొల్లూరులో డబుల్ బెడ్రూమ్ ఇల్లు

- గృహప్రవేశంలో పాల్గొన్న బిఆర్ఎస్ సీనియర్ నేత ఎర్రబెల్లి సతీష్ రావు




**కూకట్ పల్లి, ఏప్రిల్ 9, నవభూమి ప్రతినిధి :** 124వ డివిజన్లోని ఎల్లమ్మ బండ అంబేద్కర్ నగర్ కు చెందిన జీడిమళ్ల లక్ష్మి గత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ద్వారా డబుల్ బెడ్రూమ్ హౌసింగ్ పథకం కింది కొల్లూరు ప్రాంతంలో బ్లాక్ నం.94లో గృహాన్ని పొందారు. ఈ సందర్భంగా, బుధవారం జరిగిన గృహప్రవేశ కార్యక్రమంలో భారత రాష్ట్ర సమితి సీనియర్ నాయకుడు ఎర్రబెల్లి సతీష్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎర్రబెల్లి సతీష్ రావు మాట్లాడుతూ...పేదలకు గృహాలను అందించడం ద్వారా వారి జీవన ప్రమాణాలు మెరుగుపడతాయన్నారు. గత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు నాయకత్వంలో పేదల కోసం డబుల్ బెడ్రూమ్ హౌసింగ్ పథకాన్ని ప్రారంభించిందని, ఈ పథకం ద్వారా, కొల్లూరు ప్రాంతంలో 15,660 గృహాలు నిర్మించబడ్డాయి, ఇవి సుమారు 60,000 మందికి ఆశ్రయం కల్పించాయని గుర్తు చేశారు.

# సిఆర్ ఆశయాల సాధనకు పార్టీ శ్రేణులు పునరంకితం కావాలి

- సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం
- సిపిఐ ఆధ్వర్యంలో ఘనంగా సిఆర్ 31 వర్ధంతి
- చంద్ర రాజేశ్వర్‌రావు ధన్యజీవి
- భూపోరాటాలకు నాందిపలికి మహానేత సిఆర్

**పాల్వంచ ఏప్రిల్ 9 నవభూమి ప్రతినిధి:** దేశవ్యాప్తంగా భూ పోరాటాలకు శ్రీకారం చుట్టి నిరుపేద కుటుంబాలకు జీవనోపాది కల్పించిన చంద్ర రాజేశ్వరరావు ధన్యజీవి అని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం అన్నారు. సిపిఐ అగ్రనాయకులు, మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి చంద్ర రాజేశ్వర్‌రావు 31వ వర్ధంతి సందర్భంగా బుధవారం స్థానిక చంద్ర రాజేశ్వరరావు భవన్ లో ఘనంగా నిర్వహించారు. తొలుత సిఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జమీందారి కుటుంబంలో జన్మించి, కమ్యూనిస్టు ఉద్యమాలకు ఆకర్షితుడై తన యావదాస్తిని పేదలకు పంపిణీ చేసిన మహానీయుడు చంద్ర రాజేశ్వర్‌రావు అని కొనియాడారు. పేదలకు భూమి దక్కితనే దేశాభివృద్ధి సాధ్యమవుతుందని విశ్వసించిన సిఆర్ దేశవ్యాప్త భూపోరాటాలకు నాంది పలికాడన్నారు. మహిళలపై దాడులు, అరాచకాలను, ఉద్యమాల అణచివేతకు పూనుకుంటున్న ప్రభుత్వాలకు అడ్డుకట్ట వేసేందుకు ఉద్యమాల్లో పాల్గొనే ప్రజలకు రక్షణ కల్పించేందుకు ఆరు దశాబ్దాల క్రితమే జనసేవాదళ్‌ను ఏర్పాటు చేసిన ముందు చూపు ఉన్న మహానేత సీఆర్ అని కొనియాడారు.

# రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్రలో పాల్గొన్న గొట్టిముక్కల వెంకటేశ్వరరావు



**కూకట్‌పల్లి, ఏప్రిల్ 9, నవభూమి ప్రతినిధి:** కూకట్ పల్లి నియోజకవర్గంలో ఏఐసిసి పిలుపు మేరకు మంగళవారం ఉదయం రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర నిర్వహించారు. నియోజకవర్గ ఇంచార్జి బండి రమేష్ ఆధ్వర్యంలో ఈ పాదయాత్ర కెపిఎచ్‌బి మెయిన్ రోడ్‌లో గల గాంధీ విగ్రహం వద్ద ప్రారంభమై రమ్య సెంటర్ వరకు సాగింది. పాదయాత్రలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, యూత్ కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్, బీసీ సెల్, మైనారిటీ డిపార్ట్మెంట్‌లకు చెందిన నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. రాజ్యాంగ విలువలను పరిరక్షించాలన్న సంకల్పంతో ప్రజల్లో చైతన్యం కల్గించేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు ఇంచార్జి బండి రమేష్ పేర్కొన్నారు. నాటి స్వాతంత్ర్య సమరయోధులు గాంధీ, అంబేద్కర్‌ల ఆలోచనలు దేశానికి మార్గదర్శకాలని, వాటిని అమలులో ఉంచడం ప్రజల బాధ్యతగా ఆయన పేర్కొన్నారు. పాదయాత్రలో పలువురు నాయకులు రాజ్యాంగంపై మాట్లాడుతూ, ప్రజాస్వామ్య పరిరక్షణకు యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

# హాస్టల్ బాత్‌రూమ్‌లో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ మృతి



**కూకట్‌పల్లి, ఏప్రిల్ 9, నవభూమి ప్రతినిధి:** కూకట్ పల్లి లోని అడగుట్టలో హాస్టల్‌లో నివాసం ఉంటున్న ఓ సాఫ్ట్‌వేర్ ఉద్యోగి అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన సంఘటన కెపిహెచ్బి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..మృతి చెందిన వ్యక్తి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఎన్టీఆర్ జిల్లాలోని వెల్దుర్తిపాడు గ్రామానికి చెందిన ఎల్లవుల బాలాజీ (29)గా గుర్తించారు. బుధవారం సాయంత్రం నాలుగు గంటల సమయంలో బాలాజీ అదృశ్యంగా ఉండటాన్ని గమనించిన అతని రూమ్మేట్ శ్రీరామ్ బాత్‌రూమ్‌లోకి వెళ్లగా అక్కడ అతడు అపస్మారక స్థితిలో ఉన్నాడు. వెంటనే అతడిని హోలిస్టిక్ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతిచెందినట్టు డాక్టర్లు ప్రకటించారు. బాలాజీ గత రెండు నెలలుగా గ్యాస్ సమస్య, వాంతులతో బాధపడుతున్నట్లు సమాచారం. అలాగే అతడి ఎడమ చేతిలో నొప్పి ఉండేది. 2024లో కుడి చేతిలో రక్తపు గడ్డను తీసివేసేందుకు శస్త్రచికిత్స కూడా చేయించుకున్నాడు. ఉద్యోగబాధ్యతల వల్ల రాత్రివేళల వరకు పని చేసేవాడిగా, తీవ్రమైన పని ఒత్తిడికి లోనవుతున్నాడని స్నేహితులు చెబుతున్నారు. బాలాజీ గత ఏడాది నుంచి అడగుట్టలోని మణ హాస్టల్‌లో ఉంటున్నాడు. మృతికి కారణాలు తెలుసుకునేందుకు పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. పూర్తి వివరాలు పోస్టుమార్టం రిపోర్టు తర్వాత తెలియనున్నాయి

# అమరవీరుల త్యాగాలను స్మరించుకోవాలి

**కొత్తగూడెం ఏప్రిల్ 9 నవభూమి ప్రతినిధి:** కార్మిక వర్గంకోసం, పేద ప్రజలకోసం తమ జీవితాలను అంకితం చేసి పోరాడిన నాటి అమరవీరుల త్యాగాలు స్మరించుకుంటూ వారి ఆశయాల సాధనకోసం నేటితరం కమ్యూనిస్టు, ప్రజా సంఘాల నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు భాగం హేమంతరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా కోరారు. చుంచుపల్లి మండలం రుద్రంపూర్ సెంటర్లో పునర్నిర్మించిన సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ వ్యవస్థాపక సభ్యులు, స్వాతంత్ర్య సమరయోధులు, తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధులు

# కూకట్‌పల్లి నియోజకవర్గ ప్రజా సమస్యల పరిష్కారానికి బీజేపీ నాయకుల వినతి

## పార్లమెంటు సభ్యుడు ఈటల రాజేందర్‌కు వడ్డేపల్లి ఆధ్వర్యంలో వినతి పత్రం





**కూకట్‌పల్లి, ఏప్రిల్ 9, నవభూమి ప్రతినిధి:** బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీ వడ్డేపల్లి రాజేశ్వరరావు ఆధ్వర్యంలో పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ ను వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి, కూకట్‌పల్లి నియోజకవర్గంలోని పలు డివిజన్ల ప్రజా సమస్యలు అభివృద్ధి పనులపై వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా నాయకులు నియోజకవర్గం లోని మౌలిక వసతుల కొరత, రోడ్ల పరిస్థితి, మంచినీటి సమస్యలు, డ్రైనేజ్ వ్యవస్థల విస్తరణ వంటి అంశాలపై రాజేంద్ర కు వివరించారు. ఎంపీ ఈటెల రాజేందర్ ఈ విషయాలను పరిశీలించి సంబంధిత అధికారులతో చర్చించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు శంకర్ రెడ్డి, మూసాపేట్ కార్పొరేటర్ కోడిచెర్ల మహేందర్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సురేందర్ రెడ్డి, కెపిహెచ్బి కార్పొరేటర్ అభ్యర్థి ప్రీతం రెడ్డి, సీనియర్ నాయకులు జి. రమేష్, పిట్ల మనోహర్, కొత్తూరి రమేష్, డివిజన్ అధ్యక్షులు ఎర్రస్వామి, కిరణ్ కుమార్ మరియు మహిళా నాయకులు శివరంజని, శ్రీలత, రూప తదితరులు పాల్గొన్నారు

# వివాహ వేడుకలో పాల్గొన్న బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఎర్రబెల్లి సతీష్ రావు



**కూకట్‌పల్లి, ఏప్రిల్ 09, (నవభూమి ప్రతినిధి) :** ఆల్వీన్ కాలనీ డివిజన్ ఆల్విన్ కాలనీలోని సాయి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన కందుకూరి జై శంకర్ కుమార్తె వివాహ వేడుకలకు బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎర్రబెల్లి సతీష్ రావు హాజరై నూతన వధు వరులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ వేడుకలో స్థానిక ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రావుల శేషగిరికి వీరబ్రహ్మం స్వామి ఆలయకమిటీ ఆహ్వానం



**కుత్బుల్లాపూర్ - ఏప్రిల్ 9:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం పరిధిలో గాజులరామారం రావి నారాయణరెడ్డి నగర్ ప్రాంగణ గాలి పోచమ్మ బస్తీలో నూతన శ్రీశ్రీశ్రీ వీరబ్రహ్మం స్వామి దేవాలయం ఆహ్వానం పత్రికా శ్రీ రామ్ నగర్ ఎ శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ పోచమ్మ కళ్యాణ మహోత్సవం ఆహ్వాన పత్రిక బిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో గాలి పోచమ్మ బస్తి నరసింహ జగదీష్ గుప్తా మురళీకృష్ణ మెమోరీ సతీష్ గౌడ్ వేమూరి నరేష్ గౌడ్ ఊరికి లక్ష్మణ్ గౌడ్, ధార రాజేష్ ఖన్నా హరాస్ మహేష్ నాయకులు పాల్గొన్నారు

# కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ





**అశ్వాపురం ఏప్రిల్ 9 నవభూమి:** అశ్వాపురం మండలం ఆనందపురం గ్రామంలో ఏర్పాటుచేసిన అశ్వాపురం మండలానికి చెందిన 44 మందికి 44,05104 లక్షల విలువ గల కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేసిన పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు. ఈ కార్యక్రమంలో అశ్వాపురం ఎమ్మార్వో స్వర్ణ, అశ్వాపురం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఓరుగంటి బిక్షమయ్య, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, మహిళ నాయకులు, కార్యకర్తలు , పాల్గొన్నారు

# పెంచిన వంటగ్యాస్ పెట్రోల్ డీజిల్ ధరలు వెంటనే ఉపసంహరించుకోవాలి

## సిపిఎం పార్టీ డిమాండ్

**బూర్గంపాడు ఏప్రిల్ 9 నవభూమి:** వంటగ్యాస్ 50 రూపాయలు పెంచినా ధరలకు వ్యతిరేకంగా సిపిఎం పార్టీ బూర్గంపాడు మండల కమిటీ ఆధ్వర్యంలో బుధవారం మండల కేంద్రంలో గ్యాస్ సిలిండర్ తో నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబి నర్సారెడ్డి పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఇచ్చిన పిలుపులో భాగంగా వంట గ్యాస్ డీజిల్ పెట్రోల్ రేట్లు తగ్గించాలని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం వంట గ్యాస్ సిలిండర్ పై 50 రూపాయలు పెంచడం దారుణమని విమర్శించారు.

## తల్లిదండ్రులకు భగవంతుడు ఇచ్చిన

# ఆత్మీయ కానుక ఆడపిల్ల

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- ప్రేమానురాగాలకు ప్రతీకైన అమ్మాయి పుట్టడం అదృష్టం
- అమ్మాయిలను బాగా చదివించాలి
- సన్నబియ్యం లబ్ధిదారులైన అమ్మాయి తల్లిదండ్రులతో కలిసి భోజనం
- సారథినగర్‌లో ఆడపిల్ల జన్మించిన తల్లిదండ్రుల ఇంటికి వెళ్లి, స్వీట్ బాక్స్ అందించి శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కలెక్టర్





**ఖమ్మం నవభూమి బ్యూరో, ఏప్రిల్ 09 :** ప్రేమానురాగాలకు ప్రతీకైన ఆడపిల్ల పుట్టడం తల్లిదండ్రులకు భగవంతుడు ఇచ్చిన ఆత్మీయ కానుక అని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. మా పాప మా ఇంటి మణి దీపం కార్యక్రమంలో భాగంగా ఖమ్మం పట్టణం సారధి నగర్ లోని మౌనిక - సురేష్ దంపతులకు 2025, మార్చి 1న ఆడపిల్ల జన్మించిందని, ఈ సందర్భంగా బుధవారం ఈ కుటుంబానికి జిల్లా కలెక్టర్ స్వీట్ బాక్స్, ఫ్రూట్స్, బట్టలు, సర్టిఫికెట్ అందించి తల్లిదండ్రులను, అత్తమామలు ఆరూరి మంగమ్మ, ఆరూరి నరసింహాలను శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తల్లిదండ్రులకు భగవంతుడు ఇచ్చిన ఆత్మీయ కానుక ఆడపిల్ల అని, ఆడపిల్ల పుడితే భారంగా భావించకుండా అదృష్టంగా భావించి అమ్మాయి ఆశించిన మేరకు చదువుకున్న తర్వాత ఉద్యోగం లేదా వ్యాపారంలో స్థిరపడి సొంత ఆదాయ వనరులు సంపాదించుకున్న తర్వాత మాత్రమే పెళ్ళి గురించి ఆలోచించాలని, ఆడపిల్లల భావాలకు గౌరవం ఇవ్వాలని తెలిపారు. ఇంటిలో అమ్మాయిలు ఉంటే ఇల్లు కళ కళ లాడుతుందని, ప్రతి ఆడపిల్లను ఉన్నత చదువులు చదివించాలని, కుటుంబానికి గొప్ప పేరు తీసుకుని వస్తుందని అన్నారు. మౌనిక - సురేష్ దంపతుల కోరిక మేరకు పెద్ద పాప రితికకు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అక్షరాభ్యాసం గావించారు. అనంతరం కుటుంబ సభ్యులతో కలిసి సన్న బియ్యం అందిన వివరాలు తెలుసుకుని, కుటుంబ సభ్యులతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి కే. రామ్ గోపాల్ రెడ్డి, ఖమ్మం అర్బన్ మండల తహసిల్దార్ రవి కుమార్, సిడిపీఓ వీరభద్రమ్మ, అధికారులు, తదితరులు పాల్గొన్నారు

## కొత్తగూడెం విమానాశ్రయం కోసం

- కేంద్ర మంత్రి రాంమోహన్ నాయుడితో
- డాక్టర్ తుమ్మల యుగంధర్ భేటీ



**కొత్తగూడెం ఏప్రిల్ 9 నవభూమి ప్రతినిధి:** కేంద్ర పౌర విమానయానశాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు ను ఢిల్లీ లో బుధవారం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు తనయుడు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు డాక్టర్ తుమ్మల యుగంధర్ మర్యాదపూర్వకంగా కలిసి తెలంగాణ రాష్ట్రంలో ఏర్పాటు చేయనున్న పలు విమానాశ్రయాల గురించి ముఖ్యంగా భద్రాద్రి కొత్తగూడెంలో విమానాశ్రయం ఏర్పాటు యొక్క ఆవశ్యకతను వివరించారు. అలాగే వ్యవసాయం, ఆక్వా కల్చర్ కోసం డ్రోన్ ల వినియోగం కోసం కేంద్ర మంత్రితో చర్చించారు.

## ప్రజా వైద్యురాలు బిందుపల్లవికి

## వెల్లువలా పుట్టినరోజు శుభాకాంక్షలు



**కొత్తగూడెం ఏప్రిల్ 9 నవభూమి ప్రతినిధి:** కొత్తగూడెం కు చెందిన ప్రముఖ ప్రసూతి స్త్రీ సంతాన సాఫల్య వైద్యురాలు డాక్టర్ బిందుపల్లవి కి పలువురు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఆమె ఆధ్వర్యంలోని విజయలక్ష్మి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏజెన్సీ ప్రాంత ప్రజలకు సేవా కార్యక్రమాలు చేపడుతున్నారు. హెల్త్ క్యాంపులు అత్యంత తక్కువ ధరల్లో ఆపరేషన్లు నిర్వహిస్తూ తన బిందుపల్లవి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ లో ఉచిత ఓపి, రూ.17 వేలకే ఆపరేషన్లు, సంతాన సాఫల్యంలోనూ అత్యధిక సక్సెస్ రేట్ సాధించారని పలువురు ప్రశంశించారు.

## మొదలుపెట్టని పూడికతీత పనులు

## మురికి కూపంగా మారిన నాలాలు, డ్రైనేజీలు



**ఎల్బీనగర్, ఏప్రిల్ 8 (నవభూమి ప్రతినిధి) :** ఎల్బీనగర్ జోన్‌లో పూడికతీత పనులు ప్రారంభం కాలేదు. హయత్‌నగర్, ఎల్బీనగర్, సరూర్‌నగర్ సర్కిళ్ల పరిధిలోని చాలా ప్రాంతాల్లో డ్రైన్లు, నాలాలు పూడుకుపోయాయి. వ్యర్థాలన్నీ పేరుకుపోయినా కనీసం సంబంధిత జీహెచ్ఎంసీ అధికారులు ఈ దిశలో ఆలోచన చేయడం లేదు. ముందస్తుగా ప్రతి ఏటా ప్రణాళికలు చేస్తున్నా అందుకు అనుగుణంగా లక్ష్యాలను చేరడంలో మాత్రం విఫలం అవుతున్నారు. నాలాలను పూడిక తీశామని, డ్రైన్లు క్లీనింగ్ చేశామంటూ బిల్లులు పెట్టడం తప్పిస్తే పూర్తిస్థాయిలో ఈ పనులపై పర్యవేక్షణ కరువు అవుతోందన్న విమర్శలు ప్రతిసారీ వినిపిస్తూనే ఉన్నాయి. ఈ పనులను చేపడుతున్న కాంట్రాక్టర్లతో అధికారులు కుమ్మక్కు కావడంతోనే ఈ పనుల్లో లక్ష్యాలకు అనుగుణంగా పనులు జరగడం లేదన్న విమర్శలు ఉన్నాయి. మూడు సర్కిళ్ల పరిధిలో ప్రతియేటా వర్షాకాలానికి ముందు పూడికతీత పనుల కోసం నిధులు మంజూరు అవుతున్నా అవి అనుకున్న రీతిలో పనులు జరుగడం లేదని ఆరోపణలు ఉన్నాయి. ఈ క్రమంలోనే తాజాగా ఏప్రిల్ మాసం వచ్చినా పూడికతీత పనులకు అధికారులు ఇంకా శ్రీకారం చుట్టలేదు. ఈ పనులపై ప్రతియేటా ముందస్తుగానే ప్రణాళికలు చేస్తున్నా అందుకు అనుగుణంగా పక్కాగా పనులను చేయడం లేదని ఆయా ప్రాంతాల ప్రజల నుంచి కూడా ఫిర్యాదులు వస్తున్నాయి. ప్రధానంగా చైతన్యపురి నాలా, సరూర్‌నగర్ చెరువు కట్ట తూముల వద్ద నాలాలను ఒక్కసారి పరిశీలిస్తే వ్యర్థాలు పేరుకుపోయి కనీసం ఎవ్వరూ పట్టించుకున్న దాఖలాలు లేవని స్పష్టం అవుతోంది. సాధారణంగా చెరువు నుంచి నాలాలోకి కలిసే నీరు సాఫీగా వెళ్లేలా ఈ ప్రాంతాన్ని క్లీన్ చేయాల్సిన అధికారులు పట్టించుకోకపోవడంతో అక్కడ డంపింగ్ యార్డుగా మారిన దుస్థితిని నిత్యం ఈ దారిలో వెళ్తున్న సంబంధిత అధికారులు పరిశీలిస్తున్నా పట్టించుకున్న దాఖలాలు కనిపించడం లేదు. ఈ విషయంలో ఇప్పటికైనా అధికారులు చిత్తశుద్ధితో వ్యవహరించి ఈ ఏడాదైనా పూడికతీత పనులను త్వరగా ప్రారంభించి పూర్తిస్థాయిలో పనులు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

## ఎర్రగడ్డ చెస్ట్ హాస్పిటల్‌లో

## మద్యం సేవిస్తూ పట్టుబడ్డ వార్డ్ బాయ్



**హైదరాబాద్ ఏప్రిల్ 9:(నవభూమి ప్రతినిధి) :** కాంగ్రెస్ పాలనలో ప్రభుత్వ ఆస్పత్రులు అస్తవ్యస్తంగా మారాయి. అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారుతున్నాయి. ఇందుకు నిదర్శనం.. ఎర్రగడ్డ ప్రభుత్వ చెస్ట్ హాస్పిటల్‌లో చోటు చేసుకున్న ఘటనే. హైదరాబాద్ నగరంలోని ఎర్రగడ్డ చెస్ట్ ఆస్పత్రిలో ఓ ఉద్యోగి మద్యం సేవిస్తూ మీడియా ప్రతినిధి కంటపడ్డాడు. దర్జాగా బెడ్ మీద మద్యం పెట్టుకుని.. తాగుతూ ఎంజాయ్ చేస్తున్నాడు. అది కూడా ఆక్సిజన్ ప్లాంట్ పక్కనే. ఈ తతంగాన్ని మీడియా ప్రతినిధి తన సెల్‌ఫోన్‌లో రికార్డు చేశాడు. ఐడీ కార్డు చూపించమని అడిగితే మద్యం సేవించిన వ్యక్తి వెనుకంజ వేశాడు. చివరకు ఈ వీడియో వైరల్ కావడంతో ఆస్పత్రి యాజమాన్యం స్పందించింది. విచారణ చేపట్టామని, విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన ఉద్యోగిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## తల్లిదండ్రులకు భగవంతుడు ఇచ్చిన

# ఆత్మీయ కానుక ఆడపిల్ల

**ఖమ్మం నవభూమి బ్యూరో, ఏప్రిల్ 09 :** ప్రేమానురాగాలకు ప్రతీకైన ఆడపిల్ల పుట్టడం తల్లిదండ్రులకు భగవంతుడు ఇచ్చిన ఆత్మీయ కానుక అని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. మా పాప మా ఇంటి మణి దీపం కార్యక్రమంలో భాగంగా ఖమ్మం పట్టణం సారధి నగర్ లోని మౌనిక - సురేష్ దంపతులకు 2025, మార్చి 1న ఆడపిల్ల జన్మించిందని, ఈ సందర్భంగా బుధవారం ఈ కుటుంబానికి జిల్లా కలెక్టర్ స్వీట్ బాక్స్, ఫ్రూట్స్, బట్టలు, సర్టిఫికెట్ అందించి తల్లిదండ్రులను, అత్తమామలు ఆరూరి మంగమ్మ, ఆరూరి నరసింహాలను శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తల్లిదండ్రులకు భగవంతుడు ఇచ్చిన ఆత్మీయ కానుక ఆడపిల్ల అని, ఆడపిల్ల పుడితే భారంగా భావించకుండా అదృష్టంగా భావించి అమ్మాయి ఆశించిన మేరకు చదువుకున్న తర్వాత ఉద్యోగం లేదా వ్యాపారంలో స్థిరపడి సొంత ఆదాయ వనరులు సంపాదించుకున్న తర్వాత మాత్రమే పెళ్ళి గురించి ఆలోచించాలని, ఆడపిల్లల భావాలకు గౌరవం ఇవ్వాలని తెలిపారు. ఇంటిలో అమ్మాయిలు ఉంటే ఇల్లు కళ కళ లాడుతుందని,



ప్రతి ఆడపిల్లను ఉన్నత చదువులు చదివించాలని, కుటుంబానికి గొప్ప పేరు తీసుకుని వస్తుందని అన్నారు. మౌనిక - సురేష్ దంపతుల కోరిక మేరకు పెద్ద పాప రితికకు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అక్షరాభ్యాసం గావించారు. అనంతరం కుటుంబ సభ్యులతో కలిసి సన్న బియ్యం అందిన వివరాలు తెలుసుకుని, కుటుంబ సభ్యులతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి కే. రామ్ గోపాల్ రెడ్డి, ఖమ్మం అర్బన్ మండల తహసిల్దార్ రవి కుమార్, సిడిపీఓ వీరభద్రమ్మ, అధికారులు, తదితరులు పాల్గొన్నారు